ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

బుధవారం 02-07-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :15 | www.edikadanijam.com

## ముగిసిన కేంద్ర కేబినెట్ భేటీ




రూ.14,115 కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం

ద్వారకా టన్నెల్‌కు గ్రీన్ సిగ్నల్

ఢిల్లీలో ట్రాఫిక్‌కు చెక్

యూపీ హైవేకు కేంద్రం ఓకే

57 రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం

## రేవంత్‌పై రాజగోపాల్ రెడ్డి ఫైర్




కాంగ్రెస్‌లో విభేదాలు మరోసారి బహిర్గతం

'ఒంటెద్దు పోకడలు సరికావు'

యాదగిరిగుట్ట బోర్డుపై అసంతృప్తి

నల్లగొండ సభకు దూరమైన ఎమ్మెల్యే

హాట్ కామెంట్స్‌తో రాజకీయ కలకలం

ఒరిజినల్ కాంగ్రెస్ నేతలకు అన్యాయం?

కొత్త నేతల హవాపై రాజగోపాల్ అసహనం

ప్రభుత్వంలో ఆడంబరాలే ఎక్కువ: ఎమ్మెల్యే

**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కదా నిజం ):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక టీవీ ఛానల్ లైవ్ ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు రోజురోజుకూ కనుమరుగవుతున్నారని, ఎక్కడెక్కడి నుంచో వచ్చిన కొత్తవాళ్ల హవానే ఇప్పుడు నడుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వంలో "షో అప్స్" (ఆడంబరాలు) ఎక్కువయ్యాయని, ముఖ్యమంత్రి ఒంటెద్దు పోకడలు అస్సలు బాలేవంటూ రాజగోపాల్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

## ఎన్నికల్లో అమరావతినో.. మావిగన్‌నో తేల్చుకుందా

అమరావతి-మావిగన్‌పై ప్రజలే తీర్పు

చంద్రబాబుకు జగన్ బహిరంగ సవాల్

మేనిఫెస్టోలో 'మావిగన్'కు చోటు

2029లో కీలక అజెండాపై పోరు

రాజధాని అంశం మళ్లీ రాజకీయ వేడి

**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కదా నిజం):** వచ్చే ఎన్నికల్లో తన విధానమేంటో ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తేల్చేశారు. గతంలో చెప్పినట్లుగా 'మావిగన్' కే కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు అది నచ్చితేనే తనకు ఓటు వేయాలని లేదంటే వద్దని జగన్ చెప్పారు.




## 'గొడ్డలిపార్టీ'గా పిలవండి

వైసీపీపై సీఎం తీవ్ర విమర్శలు

మూడు రాజధానులపై మరోసారి ఫైర్

రాజధాని రైతులకు అండగా ప్రభుత్వం

సోషల్ మీడియా పోస్టులపై ఆగ్రహం

హోంమంత్రి అనితకు చంద్రబాబు మద్దతు

రౌడీయిజంపై సీఎం హెచ్చరిక




**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కద నిజం):** ప్రజలు కూడా వైసీపీని గొడ్డలిపార్టీ అనే పిలవాలని సీఎం చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లాలోని పొన్నపువారిపాలెంలో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక గొడ్డలిపార్టీ ఉందని, ప్రజలు కూడా దానిని అలాగే పిలవాలని అన్నారు. రౌడీలతో రాజధాని రైతులపై దండయాత్రకు వెళ్లారని, రౌడీయింజం చేస్తే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. 2029 తరవాత రాజధాని ఏది అంటే నవ్వుకునేవాళ్లు అని మూడు రాజధానులు అంటూ మూడు ముక్కల ఆట ఆడారని విమర్శించారు. అందరికీ రాజధాని కావాలని కానీ గొడ్డలిపార్టీకి అవసరంలేదని మండిపడ్డారు.

## బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక పరిణామం

### బాధితురాలికి హైకోర్టు నోటీసులు




## చరిత్ర పుటల్లోకి ఉపాధి హామీ పథకం

'జీ రామ్ జీ' చట్టం అమల్లోకి

ఉపాధి 100 నుంచి 125 రోజులకు

రోజువారీ వేతనం రూ.300

కేంద్ర-రాష్ట్రాల వ్యయ భాగస్వామ్యం

కొత్త చట్టంపై రాష్ట్రాల అభ్యంతరం

నేడు తెలంగాణ కేబినెట్‌లో చర్చ

2 లో

## రాముని బాటలో కాంగ్రెస్.. రావణుని బాటలో బీజేపీ

రేవంత్ పాలనపై మల్లు రవి ప్రశంసలు

బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ఎంపీ

తెలంగాణలో కాంగ్రెస్‌ను ఓడించడం అసాధ్యం

అయోధ్య అంశంపై బీజేపీపై ఆరోపణలు

విభజన రాజకీయాలకు ప్రజలే చెక్

కేంద్రంలో కాంగ్రెస్ అధికారమే లక్ష్యం




**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కద నిజం ):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాముడి ఆదర్శాల బాటలో నడుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి కొనియాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, సర్వజన సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా మన్ననలు పొందుతోందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాదరణతో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడం బీజేపీ నాయకుల మూర్ఖత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.

## మరో 7,000 కోట్ల అప్పు..

### ఇప్పటివరకు అప్పు 25,900 కోట్లు




ఆర్బీఐ నుంచి అప్పుల పరంపర

రెండో త్రైమాసికానికి శ్రీకారం

రూ.80 వేల కోట్లే లక్ష్యం

ఓపెన్ మార్కెట్‌లో రుణ సమీకరణ

రుణభారంపై రాజకీయ చర్చ

## ఖరీఫ్‌కు వానల పరీక్ష




15.10 లక్షల ఎకరాలకే పరిమితమైన సాగు

17 జిల్లాల్లో చినుకు జాడే లేదు

వరి నాట్లు ఆశించిన స్థాయిలో లేవు

పత్తి సాగు కూడా వెనుకబాటు

పెరిగిన పెట్టుబడులతో కౌలు రైతుల వెనుకడుగు

మరో 15 రోజులు వానలే కీలకం

ఆరుతడి పంటలపై రైతుల దృష్టి

కరువు భయంతో రైతుల్లో ఆందోళన

**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కద నిజం :** ఖరీఫ్ పంట కాలంలో ఎప్పుడూ లేని విధంగా అతి తక్కువ పంటలు సాగైనట్లు వ్యవసాయ శాఖ పేర్కొంది. ఈ సీజన్‌లో రైతులు 1.32 కోట్ల ఎకరాల వరకు వివిధ రకాల పంటలు సాగు చేస్తారని అంచనా వేస్తే ఇప్పటివరకు 15.10 లక్షల ఎకరాల మాత్రమే సాగు అయిందని అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత వానాకాలం సీజన్‌లో జూన్ చివరి నాటికి 28.41 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. ఇప్పటివరకు ఆశించిన మేరకు వానలు కురవకపోవడంతో సుమారు 13.31 లక్షల ఎకరాలు తక్కువగా పంటలు సాగయ్యాయి.

ఖరీఫ్‌లో వరి 65 లక్షల ఎకరాల్లో సాగు చేయవచ్చని అంచనా వేస్తే ఇప్పటివరకు 42 వేల ఎకరాల్లో మాత్రమే నాట్లు వేసినట్లు తెలుస్తోంది. పత్తి 48.93 లక్షల ఎకరాలకు ఇప్పటివరకు 12.70 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాలకు 31,450, కందులు 6.69 లక్షల ఎకరాలకు 56,100, సోయాబీన్ 4.20 లక్షల ఎకరాలకు 25,220, జొన్న 50,730 ఎకరాలకు 4,120 ఎకరాలు, పెసర్లు 85,779 ఎకరాలకు 8,520 ఎకరాలు, మినుములు 32,903 ఎకరాలకు 3,891, చెరకు 59,275 ఎకరాలకు 21,315 ఎకరాల్లో మాత్రమే పంటలు వేశారు. మిగతాది 2 లో..

## వినియోగదారులకు గుడ్ న్యూస్ భారీగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధరలు

కమర్షియల్ గ్యాస్‌పై రూ.188.50 తగ్గింపు

హోటళ్లు, రెస్టారెంట్లకు భారీ ఊరట

19 కిలోల సిలిండర్ ధర రూ.2,930

యుద్ధ ఉద్రిక్తతలు తగ్గడంతో నిర్ణయం

డొమెస్టిక్ సిలిండర్ ధర యథాతథం

వాణిజ్య రంగానికి కేంద్రం తీపి కబురు




**న్యూస్ డెస్క్, 01 జూలై ఇది కద నిజం):** అమెరికా, ఇరాన్ యుద్ధం కారణంగా దక్షిణ ఆసియాలో నెలకొన్న పరిస్థితులు, హార్మూజ్ జలసంధి క్లోజ్ చేయడం కారణంగా గ్యాస్ సరఫరాపై భారీ ప్రభావం పడిన విషయం తెలిసిందే. దీంతో దేశంలో కమర్షియల్ గ్యాస్ రేట్లను కంపెనీలు భారీగా పెంచాయి. తాజాగా యుద్ధ పరిస్థితులు తగ్గి సాధారణ పరిస్థితి నెలకొనడంతో చమురు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ రేట్లను సవరించింది.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం




భూ విధానంలో సంస్కరణలు

భూములపై పూర్తి హక్కులు

దేవలపర్లకు గ్రీన్ సిగ్నల్

పెట్టుబడులకు భారీ ఊతం

టూరిజం రంగానికి బూస్ట్

Registered No : APTEL/25/A0818



## రాముని బాటలో కాంగ్రెస్.. రావణుని బాటలో బీజేపీ : ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



దేశంలో, రాష్ట్రంలో బీజేపీ అత్యంత అవినీతి, అక్రమాలు, నియంతృత్వ ధోరణులతో ఒక రావణాసుర పాలనను సాగిస్తోందని, అలాంటి మత రాజకీయాలు చేసే పార్టీకి తెలంగాణలో ఎంతమాత్రం అవకాశం లేదని ఆయన తేల్చిచెప్పారు.

ఇటీవల తెలంగాణలో మూడు రోజుల పాటు పర్యటించిన బీజేపీ జాతీయ నేత నితిన్ నబీన్ పర్యటన ఒక 'అట్టర్ ఫ్లాప్ షో' గా ముగిసిందని మల్లు రవి ఎద్దేవా చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ముక్త్ రాష్ట్రంగా మారుస్తామంటూ నితిన్ నబీన్ చేసిన ప్రగల్భాలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గద్దె దించడం బీజేపీ వల్ల కాదు కదా.. ఎవరి వల్లా కాదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ అధికారంలోకి వస్తామని బీజేపీ పగటి కలలు కంటోందని, తెలంగాణ సమాజం మత విద్వేష రాజకీయాలను ఎప్పుడూ ఆదరించదని స్పష్టం చేశారు. రేవంత్ ఆధ్వర్యంలో రాముని బాటలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే సత్తా, దమ్ము బీజేపీకి లేవని, క్షేత్రస్థాయిలో ఉనికి కోసమే ఆ పార్టీ నేతలు ఆరాటపడుతున్నారని విమర్శించారు.

బీజేపీ ముక్త్ భారత్ ఖాయం

అయోధ్య రామమందిరం అంశంపై బీజేపీపై మల్లు రవి తీవ్రమైన ఆరోపణలు చేశారు. గత 40 ఏళ్లుగా అయోధ్య రాముడి పేరు చెప్పుకుని పబ్బం గడుపుకుంటున్న బీజేపీ.. చివరకు ఆ దేవుడి సొమ్మును కూడా వదలకుండా దిగమింగిందని ధ్వజమెత్తారు. పాప భీతి, దైవ భక్తి లేకుండా దేవుడి పైసలనే మింగేసిన బీజేపీకి దేశంలో ఇక పుట్టగతులు ఉండవని, త్వరలోనే దేశం 'బీజేపీ ముక్త్ భారత్' కావడం ఖాయమని జోస్యం చెప్పారు. స్వయంగా బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలోనే ఆ పార్టీ అవినీతిపై అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, దేశంలో బీజేపీకి కాలం చెల్లిందని అయోధ్య వాసులే స్వయంగా అంటున్నారని పేర్కొన్నారు.

ప్రజలను మోసం చేస్తూ, విభజన రాజకీయాలతో ఎంతో కాలం పాలన సాగించలేరని, రాబోయే సార్వత్రిక ఎన్నికలే బీజేపీకి చివరి ఎన్నికలు కాబోతున్నాయని మల్లు రవి హెచ్చరించారు. అవినీతి, అక్రమాలతో సాగుతున్న రావణ కాష్ఠానికి ప్రజలు త్వరలోనే చరమగీతం పాడనున్నారని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీయడం ఖాయమని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో దేశ ప్రధాని పీఠాన్ని రాహుల్ గాంధీ అధిరోహించడం ఖాయమని, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు.

## వినియోగదారులకు గుడ్ న్యూస్ భారీగా తగ్గిన గ్యాస్ సిలిండర్ ధరలు

మొదటి పేజీ తరువాయి

ఇందులో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లు, వాణిజ్య వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం భారీ తీపి కబురు అందించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. దేశవ్యాప్తంగా 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై ఏకంగా రూ. 188.50 మేర తగ్గింపును ప్రకటించాయి.

రూ. 2,930 కి చేరిన ధర

ఈ భారీ తగ్గింపుతో ప్రస్తుతం దేశీయ మార్కెట్లో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 2,930 కి చేరింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో వచ్చిన మార్పుల నేపథ్యంలో ఈ తగ్గింపు వర్తింపజేసినట్లు చమురు సంస్థలు వెల్లడించాయి. అయితే, ఇళ్లలో ఉపయోగించే 14.2 కిలోల డొమెస్టిక్ (గృహ వినియోగ) గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు చేయకపోవడంతో సాధారణ ప్రజలకు మాత్రం నిరాశే ఎదురైంది. కమర్షియల్ గ్యాస్ ధరలు తగ్గడం వల్ల హోటళ్లు, క్యాటరింగ్ వ్యాపారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

## ఎన్నికల్లో అమరావతినో.. మావిగన్‌నో తేల్చుకుందా -మాజీ సీఎం జగన్ సవాల్

మొదటి పేజీ తరువాయి

అమరావతి నచ్చితే చంద్రబాబుకు ఓటు వేయాలన్నారు.



ఎన్నికల్లో అమరావతినో.. మావిగనో తేల్చుకుందామని సవాల్ విసిరారు. 2029 ఎన్నికల్లో మావిగన్ వర్సెస్ అమరావతి అని జగన్ నిక్కచ్చిగా మాట్లాడారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడుతూ అమరావతి, మావిగన్‌తో పాటు గాదె సాయికృష్ణ ఉదంతంపై ఆయన స్పందించారు. 'మావిగన్' అజెండాతోనే ఎన్నికలు వెళ్తామన్నారు. తమ మేనిఫెస్టోలో కూడా ఉంటుందని జగన్ తెలిపారు. మచిలీపట్నం, విజయవాడ, అమరావతి మూడు కనెక్టింగ్ ఉంటుందన్నారు. అమరావతిలో కాకుండా కట్టే బిల్డింగులు ఇక్కడ కడితే చాలు బ్రహ్మాండమైన రాజధాని తయారవుతోందని జగన్ పేర్కొన్నారు.

అమరావతిని త్వరగా పూర్తి చేసేందుకు కూటమి ప్రయత్నం

కాగా కూటమి ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తోంది. అలాగే రాజధాని అమరావతిగా చట్టం కూడా చేసింది. విధ్వంసం నుంచి వికాసం వైపు వెళ్తున్నామని ఇప్పటికే చాలా సభల ద్వారా సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ప్రసంగించారు. అంతేకాదు కాల సమయం పెట్టుకుని కొన్ని బిల్డింగులను కూడా కట్టింది. మరి కొన్ని నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. అటు కేంద్రప్రభుత్వం కూడా కేంద్రకార్యాలయాలు ఏర్పాటుకు సైతం ముందుకు వచ్చింది. అటు అభివృద్ధికి సంబంధించిన నిధులను సైతం విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలో తన విధానాన్ని జగన్ క్లియర్ కట్‌గా చెప్పారు. మరి జగన్ విధానానికి ఎంత మద్దతు లభిస్తుందో, ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

## రేవంత్‌పై రాజగోపాల్ రెడ్డి ఫైర్

మొదటి పేజీ తరువాయి

యాదగిరిగుట్ట బోర్డు వివాదం.. అందుకే సభకు వెళ్లలేదు



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డు) నియామకంపై స్థానిక సీనియర్ నేతగా, ఎమ్మెల్యేగా ఉన్న తనకు కనీస సమాచారం కూడా ఇవ్వకపోవడంపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను సీనియర్ నాయకుడిని, ఇక్కడి ఎమ్మెల్యేని.. నాకే సమాచారం ఇవ్వకపోతే ఎలా?" అని ప్రశ్నించారు. ఈ నియామకాలు, సీఎం వ్యవహారశైలి నచ్చకనే తాను ఇటీవల నిర్వహించిన నల్లగొండ బహిరంగ సభకు హాజరు కాకుండా దూరంగా ఉన్నట్లు ఆయన బహిరంగంగానే స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డి చేసిన ఈ హాట్ కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

# ఖరీఫ్‌కు వానల పరీక్ష

## 15.10 లక్షల ఎకరాలకే పరిమితమైన సాగు

మొదటి పేజీ తరువాయి

32,903 ఎకరాలకు 3,891, చెరకు 59,275 ఎకరాలకు 21,315 ఎకరాల్లో మాత్రమే పంటలు వేశారు.

17 జిల్లాల్లో చినుకు జాడే లేదు..

ఇప్పటివరకు 17 జిల్లాల్లో చినుకు వాన పడలేదు. 13 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. నల్లగొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో విత్తనాలు వేసేలా వర్షపాతం నమోదైంది. మరో 15 రోజుల వరకు వానలు కురువ కపోతే ఈ ఏడాది కరువగా ప్రకటించక తప్పదు. విత్తనాలు వేసిన జిల్లాలో కూడా రైతులు రెండు, మూడు జల్లులు కురిస్తే వేసిన పత్తి, వరి పంటలు చేతికొస్తాయని లేదంటే ఎండకు మాడిపోతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సీజన్‌లో వ్యవసాయ శాఖ సాగు తగినట్లుగా 16.70 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 0.48 లక్షల మొక్కజొన్న, 95 లక్షల ప్రత్తి ప్యాకెట్లు, 1.35 లక్షల క్వింటాళ్ల సోయాచిక్కుడు విత్తనాలు అవసరమవుతాయని, వరిలో సన్న బియ్యం సాగు పెరిగే అవకాశమున్నందున విత్తనాలను అధికమొత్తంలో అందుబాటులో ఉంచారు. ఇటీవల ఏడు రకాల సన్నాలు వేయాలని చెప్పి విత్తనాల కొరత లేకుండా ప్రభుత్వం రైతు వేదికల్లో రైతులకు అందుబాటులో ఉంచింది.

సాగుకు కౌలు రైతులు దూరం..

ఒక పక్క వానలు లేక, మరోవైపు విత్తనాలు, యూరియా ధరలు భారీగా పెరిగాయి. అంతేకాదు భూమి కలిగిన పట్టాదారులు ఏడాదికి చెల్లించే కౌలు కూడా పెంచారు. ఈ ఏడు కూడా కూలీల కొరత కూడా రెట్టింపు అయింది. ఇన్ని సమస్యల మధ్య భూమి కౌలుకు తీసుకుని అప్పులు చేసి పంట పండించడం కంటే పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లడం ఉత్తమమనే ఆలోచనలో కౌలు రైతులు ఉన్నారు. రేవంత్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా, క్రాప్ రుణాలు, ప్రకృత్తి విపత్తులకు నష్టం జరిగితే ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో వ్యవసాయానికి మొగ్గు చూపినట్లు రైతు సంఘాలు చెబుతున్నాయి. వరి సాగు చేస్తే కౌలు, ఎరువులు, దుక్కులు దున్నడం, వరినాట్లకు కూలీలు, వరి కోత, కేంద్రాలకు ధాన్యం తరలింపు వంటి ఖర్చులు ఒక ఎకరానికి రూ. 60 వేలు వస్తుంది. అదేవిధంగా పత్తి పంటకు సైతం ఎకరానికి రూ.81 వేలు పెట్టుబడి అవుతుండటంతో కౌలు రైతులు సాగుకు ముందుకు రావడం లేదు.

ఆరుతడి పంటలకే మొగ్గు..

ఈ సీజన్లో రైతులు వరి, పత్తి పంటలు కంటే ఆరుతడి పంటలు వేసేందుకు మొగ్గు చూపుతున్నారు. సరిపడా వానలు కురువకపోవడంతో కూరగాయలు, పండ్లు, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలు, శనగ పంటలు వేస్తున్నారు. వీటితో అధిక ఆదాయం వస్తోందని నెలరోజుల నుంచి ఉద్యాన శాఖ ప్రచారం చేపట్టింది. ఈ ఏడాది నుంచి మార్కెట్ సౌకర్యాలు మెరుగుపరుస్తున్నట్టు తెలిపింది. మొన్నటివరకు రైతులు కూరగాయలు, పండ్లు మార్కెట్‌కు తీసుకొచ్చినప్పుడే ధరలు పడిపోతాయి. అదే దళారులు మాత్రం రెండింతలు ధరలకు విక్రయిస్తున్నారు. అందుకే ఈసారి అలాంటి పరిస్థితులు రాకుండా ఉద్యాన శాఖ చర్యలు చేపడుతోంది.

## ఏపీ ప్రభుత్వ సంచలన నిర్ణయం

**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కద నిజం):** రాష్ట్రంలో పర్యాటకం, పరిశ్రమలు తదితర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమివ్వాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ కేటాయింపు విధానంలో కీలక మార్పులు చేసింది. 2024 జూలై 1 తర్వాత వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములపై పూర్తి హక్కులను ఆయా సంస్థలకు కల్పిస్తూ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నిర్ణయంతో కేటాయించిన భూములపై యాజమాన్య హక్కులతో పాటు అవసరమైన ఇతర హక్కులన్నీ సంబంధిత సంస్థలకు వర్తించేలా ఉత్తర్వులు వెలువడ్డాయి.

కొత్త నిబంధనల ప్రకారం పర్యాటక శాఖ, ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలకు కేటాయించిన భూములను అవసరమైతే విక్రయించేందుకు లేదా లీజుకు ఇవ్వేందుకు అవకాశం కల్పించారు. భూమి విలువ ప్రభుత్వానికి పూర్తిగా చెల్లించాల్సి ఉన్నప్పటికీ, పెండింగ్ బకాయిలు ఉన్న సందర్భాల్లో కూడా ఎంపికైన డెవలపర్లకు ఆ భూములను బదిలీ చేసే వెసులుబాటు కల్పించారు. ఏపీ టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2024--29 ప్రకారం డెవలపర్లను ఎంపిక చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే సెక్షన్ 22-ఏ కింద నిషేధిత ఆస్తులకు వర్తించే నిబంధనల్లోనూ సడలింపులు కల్పించింది. ఎంపికైన డెవలపర్ల పేరిట లీజు, విక్రయ ఒప్పందాలను నమోదు చేయాలని రిజిస్ట్రేషన్ శాఖకు ఆదేశాలు జారీ చేసింది.

అదే సమయంలో భూ కేటాయింపు ఉత్తర్వులు జారీ అయిన తర్వాత ఏడు రోజుల లోపే సంబంధిత భూముల వివరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సీసీఎల్ఏ, ఐజీఆర్ఎస్ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడం, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం వెల్లడించింది. ప్రాజెక్టుల అమలులో భూములపై పూర్తి హక్కులు లేకపోవడం వల్ల పెట్టుబడిదారులు వెనుకంజ వేస్తున్నారని, ఈ సమస్యను అధిగమించేందుకే కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్లు పేర్కొంది.

అయితే ఈ ఉత్తర్వులపై మరోవైపు చర్చ కూడా సాగుతోంది. కేటాయించిన ప్రభుత్వ భూములపై సంబంధిత సంస్థలకు సర్వహక్కులు కల్పిస్తే ప్రభుత్వ నియంత్రణ ఎంతవరకు కొనసాగుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లాలంటే భూములపై పూర్తి హక్కులు తప్పనిసరని పర్యాటక రంగానికి చెందిన సంస్థలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలోనే ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## చరిత్ర పుటల్లోకి ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన 'జీ రామ్ జీ' చట్టం



**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కదా నిజం ):** భారత దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పెను సంచలనం సృష్టించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాలగర్భంలో కలిసిపోయింది. నరేగా స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్, అజీవికా మిషన్-గ్రామీణ్ ' చట్టం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఇప్పటి వరకు ఉన్న ఉపాధి హామీలో ప్రతి కూలీకి 100 రోజుల పని దినాలు ఉండగా, కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం ఇకపై గ్రామీణ కుటుంబాలకు 125 రోజుల ఉపాధి హామీతో పాటు రోజూ వారీ కనీస వేతనం రూ.300 గా ఖరారు చేశారు. గతంలో 263 రకాల పనులకు మాత్రమే అనుమతి ఉండగా ఈ నూతన పథకంలో ఆ సంఖ్యను 318కి పెంచారు. అలాగే గతంలో నరేగా కోసం కేంద్రం 100 శాతం నిధులు కేటాయిస్తుంటే ప్రస్తుత మార్పుల వల్ల కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులను భరించాల్సి ఉంటుంది. దీనివల్ల రాష్ట్రంపై అదనపు భారం పడుతుందని పలు రాష్ట్రాలు ఈ కొత్త చట్టంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి.

పలు రాష్ట్రాలు అభ్యంతరం:

కేంద్రం తీసుకువచ్చిన ఈ'వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్' పథకంపై తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ పథకాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో తీర్మానం సైతం చేసింది. ఈ పథకంలో చేరాలా వద్దా అనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన ప్రభుత్వం నేడు న జరగబోయే రాష్ట్ర కేబినెట్ లో సమగ్రంచా చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం తెలిపింది.

# మరో 7,000 కోట్ల అప్పు..

## ఇప్పటివరకు కాంగ్రెస్ తెచ్చిన అప్పు 25,900 కోట్లు

**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కదా నిజం ):** రాష్ట్రంలో పాలన చేపట్టి 30 నెలలు దాటుతున్నా సొంత ఆదాయ వనరులను పెంచుకోవడంలో విఫలమవుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్పుల పరంపరను కొనసాగిస్తూనే ఉన్నది. ఈ ఏడాది రెండో త్రైమాసికంలో తొలి రోజే రూ.7000 కోట్లు రుణ సమీకరణ చేసింది. రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) ప్రతి మంగళవారం నిర్వహించే ఓపెన్ మార్కెట్ ఈ-వేలంలో రాష్ట్ర ఆర్థికశాఖ పాల్గొని సెక్యూరిటీ బాండ్లు పెట్టింది. 13 ఏండ్ల కాలపరిమితితో 7.53 వార్షిక వడ్డీకి రూ.1000 కోట్లు, 18 ఏండ్ల కాలపరిమితితో 7.64 వార్షిక వడ్డీకి మరో రూ.2000 కోట్లు, 23 ఏండ్ల కాలపరిమితితో 7.65 వార్షిక వడ్డీకి మరో రూ.2000 కోట్లు, 29 ఏండ్ల కాలపరిమితితో 7.65 వార్షిక వడ్డీకి మరో రూ.2000 కోట్లు తీసుకున్నట్టు ఆర్బీఐ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్) ఇప్పటికే రూ.18,900 కోట్లు రుణ సమీకరణ చేసింది.

రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్) రూ.21,000 కోట్లు అప్పు తీసుకుంటామని ప్రతిపాదనలు పంపించింది. ఇందులో భాగంగా మంగళవారం రూ.7000 కోట్ల రుణ సమీకరణ చేసింది. దీంతో ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్బీఐ నుంచి తీసుకున్న అప్పు రూ.25,900 కోట్లకు చేరింది. గత బడ్జెట్ అంచనాల్లో రుణ సమీకరణను రూ.54,009 కోట్ల వరకే ప్రతిపాదించినప్పటికీ.. ఒక ఆర్బీఐ నుంచే ఓపెన్ మార్కెట్ రుణాల రూపంలో రూ.85,840 కోట్లను అప్పుగా తీసుకున్నది. బడ్జెట్ ప్రతిపాదనలతో పోలిస్తే ఇది ఏకంగా 158.93 శాతం అధికం. ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరానికిగానూ మొత్తం రూ.80,000 కోట్ల రుణ సమీకరణ చేయాలని తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించింది.

2026-27లో ఆర్బీఐ నుంచి రాష్ట్ర సర్కార్ తీసుకున్న అప్పు ఇలా..

ఏప్రిల్ 7 - రూ.3,900 కోట్లు

ఏప్రిల్ 21 - రూ.3,000 కోట్లు

మే 5న - రూ.4,000 కోట్లు

మే - 19న రూ.2000 కోట్లు

జూన్ - 2న రూ.4,000 కోట్లు . జూలై - 1న రూ.7000 కోట్లు

మొత్తం - రూ.25,900 కోట్లు

## ముగిసిన కేంద్ర కేబినెట్ భేటీ

### రూ.14,115 కోట్లతో భారీ రోడ్డు ప్రాజెక్టులకు ఆమోదం

**న్యూస్ డెస్క్, 01 జూలై (ఇది కద నిజం):** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ ముగిసింది. ఈ మేరకు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భేటీలో రూ.14,115 కోట్ల విలువైన భారీ రోడ్డు, మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేశామని అన్నారు. ముఖ్యంగా రాజధాని ఢిల్లీ ప్రాంతంలో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత విముక్తి కల్పించడంతో పాటు పొరుగు రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో కనెక్టివిటీని పెంచేందుకు కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు.

ఆరు లేన్లతో ద్వారకా టన్నెల్ ప్రాజెక్టు..

కేబినెట్ నిర్ణయాల్లో భాగంగా అత్యంత కీలకమైనది ఢిల్లీలోని ద్వారకా టన్నెల్ ప్రాజెక్టు. దాదాపు రూ.6,970 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ఆరు లేన్ల అండర్‌గ్రౌండ్ టన్నెల్ రాజధానిలో ట్రాఫిక్ రద్దీని భారీగా తగ్గించనుంది. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 8.1 కిలో మీటర్ల మేర కొత్త కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇక ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేపై ఉన్న శివమూర్తి ఇంటర్‌ఛేంజ్ నుంచి ప్రారంభం కానుంది. అది అక్కడ నుంచి వసంత కుంజ్, నెల్సన్ మండేలా మార్గ్ మీదుగా సాగుతుంది. చివరిగా బారాపుల్లా డ్రైన్ సమీపంలోని ఎలివేటెడ్ కారిడార్ గుండా ప్రయాణించి డిఎన్డి ఫ్లైవేకి లింక్ చేయనున్నారు. దీంతో వెస్ట్ ఢిల్లీ, గురుగ్రామ్ నుంచి సౌత్, ఈస్ట్ ఢిల్లీ వైపు వెళ్లే వారికి ప్రయాణ సమయం బాగా కలిసి రానుంది.

రిడ్జ్ అడవులకు లేదు.. ఢోకా

ఢిల్లీకి ఊపిరితిత్తులు లాంటి సదరన్ రిడ్జ్ అడవులకు ఎటువంటి నష్టం వాటిల్లకూడదని ప్రధాని మోదీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అందుకే ఈ టన్నెల్‌ను అడవికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తిగా భూగర్భం గుండా నిర్మిస్తామని మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టులో దాదాపు 3.14 కిలో మీటర్ల మేర ట్విన్-ట్యూబ్ అండర్‌గ్రౌండ్ టన్నెల్ ఉండనుంది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రాబోయే ఐదేళ్లలో ఇది పూర్తి కానుంది. అదేవిధంగా ఢిల్లీ ప్రాజెక్టుతో పాటు, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ ప్రాంతంలో కనెక్టివిటీని పెంచేందుకు రూ.7,145 కోట్లతో కాన్పూర్ - కబ్రాయ్ హైవే ప్రాజెక్టుకు కూడా క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇవే కాకుండా దేశంలోని 57 కీలక రైల్వే ప్రాజెక్టులకు రూ.2.60 లక్షల కోట్లు, ప్రధాన నగరాల్లో 12 కొత్త మెట్రో ప్రాజెక్టులు రూ.1.50 లక్షల కోట్లు, ఓడరేవుల ఆధునీకరణ, షిప్ రిపేర్ సదుపాయాలు, నౌకాయాన సంస్కరణల కోసం సుమారు రూ.1.50 లక్షల కోట్లు, చివరగా 5 కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంతో పాటు రూ.37,000 కోట్లతో 'ఉడాన్' పథకాన్ని విస్తరించబోతున్నారు.

## 'గొడ్డలిపార్టీ'గా పిలవండి: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

హోంమంత్రి అనితపై మేకప్ అంటూ కామెంట్లు చేస్తున్నారని, ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అవుతుందని



హెచ్చరించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. తప్పు కదా అంటే నా ఇష్టం అని అమర్నాథ్ అంటున్నారని మండిపడ్డారు. సాయికృష్ణ కేసులో పవన్ కల్యాణ్ ను తీసుకువచ్చారని, కుల రాజకీయాలు చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్, ఆయన కూతుళ్లపైనా అసభ్యకర రీతిలో పోస్టులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. బ్లేడ్ బ్యాచ్‌లు, రౌడీలకు వైసీపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.

## బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక పరిణామం బాధితురాలికి హైకోర్టు నోటీసులు

**న్యూస్ డెస్క్, 01 జూలై ( ఇది కదా నిజం ):** పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్ పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. తనపై నమోదైన కేసు తప్పుడుదని, ఇదంతా పూర్తిగా రాజకీయ ప్రేరేపితంగా జరిగిన వ్యవహారమని భగీరథ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని పోలీసుల విచారణకు సహకరిస్తున్నానని పేర్కొంటూ తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే నిందితుడి బెయిల్ అభ్యర్థనపై బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉన్నందున, ఈ విషయమై కౌంటర్ దాఖలు చేయాలంటూ బాధితురాలికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.

బెయిల్ ముగియడంతో ఇటీవల మళ్లీ జైలుకు:

కాగా ఓ మైనర్ బాలికను లైంగికంగా వేధించిన వ్యవహారంలో బండి బగీరథ్ పై పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్‌లో మే 8న పోక్సో కేసు నమోదైంది. అనంతరం పరారైన భగీరథ్‌ను మే 16న పోలీసులు అరెస్టు చేసి, చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ క్రమంలో తన ఇంజినీరింగ్ పరీక్షలు రాసేందుకు వీలుగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు భగీరథ్?కు మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. గత ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు మధ్యంతర బెయిలు లభించింది. అయితే బెయిల్ గడువు ముగియడంతో గత గురువారం తిరిగి అతడిని చర్లపల్లి జైలుకు అధికారులు తరలించారు. ఈ క్రమంలో రెగ్యులర్ బెయిల్ పిటిషన్ విచారణకు రావడంతో ఎల్లుండి హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోనుంది అనేది ఉత్కంఠగా మారింది.

# పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి రాజేంద్రనగర్ RDO ఆఫీస్ ముందు సిపిఐ ధర్నా




ఇది కద నిజం,రాజేంద్రనగర్: అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల పట్టాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయం ముందు భారీ ధర్నా కార్యక్రమం జరిగింది. సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన ఈ నిరసనలో పార్టీ శ్రేణులు, పేద ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, టి. రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పేదలకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు. సొంత ఇంటి కలతో వేలాది నిరుపేద కుటుంబాలు ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పాలకుల్లో చలనం లేకపోవడం దారుణమన్నారు. భూమిలేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు అందించాలని, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసి పారదర్శకంగా లబ్ధిదారులకు అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. పేదల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, రియాజ్, శేర్లింగంపల్లి మండల కార్యదర్శి కె. చందు యాదవ్, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, గండిపేట మండల కార్యదర్శి ఎన్. మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే భారత జాతీయ మహిళా సమైక్య (NFIW) రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కె. లక్ష్మి, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె. విజయనంద్ గౌడ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సుధాకర్, AITUC రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా, AITUC శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి గిలకరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, నాయకులు జి. సత్యం, జె. సదానంద గౌడ్, శంకరయ్య, కె. ఖాసీం, తుపాకుల రాములు, ఎస్. కొండలయ్య, జెట్టి శ్రీనివాస్, బి. నారాయణ, గంగారం తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.



# 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు 'టెట్' నుండి శాశ్వత మినహాయింపు ఇవ్వాలి



ఇది కద నిజం:తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీ రావు ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించింది. టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ుజు)కు సంబంధించి 23 ఆగస్టు 2010 నాటి ఎన్‌సీటీఈ (చీజుజు) నోటిఫికేషన్, అలాగే 29 మే 2026 నాటి గౌరవనీయ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, 2010 ఆగస్టు 23 కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నిబంధన నుండి శాశ్వత మినహాయింపు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.ఏదైనా విద్యా నిబంధన లేదా సర్వీస్ రూల్స్ జారీ చేసిన తేదీ నుండి అమలు కావడం భారతీయ పరిపాలనా విధానంలోని ప్రాథమిక సూత్రమని, గత తేదీ నుండి (రెట్రోస్పెక్టివ్‌గా) నిబంధనలను వర్తింపజేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని 'తపస్' ప్రతినిధులు స్పష్టం చేశారు. దశాబ్దాలుగా విద్యావ్యవస్థకు, దేశ నిర్మాణానికి అంకితభావంతో సేవలందించిన ఉపాధ్యాయుల నియామకాలు అప్పటి నిబంధనల ప్రకారమే చట్టబద్ధంగా జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు వారిపై కొత్త అర్హతలను రుద్ది లక్షలాది కుటుంబాలను అభద్రతా భావంలోకి నెట్టడం వల్ల ఉపాధ్యాయుల మనోధైర్యం, విద్యా వ్యవస్థ స్థిరత్వం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల, 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయుల ఉద్యోగ హక్కులు, సీనియారిటీ, పదోన్నతులు మరియు ఇతర చట్టబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించడానికి రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఈ అంశంపై చర్చించి, చట్టపరమైన మరియు విధానపరమైన రక్షణ కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని వారు అభ్యర్థించారు. అవసరమైతే పార్లమెంటులో తగిన చట్ట సవరణలు లేదా ప్రత్యేక నిబంధనలను ప్రవేశపెట్టి, అన్ని రాష్ట్రాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షులు వి.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి టి.పెంటయ్య, రాష్ట్ర సంఘటన కార్యదర్శి కె. హనుమంత్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. మహేష్, శ్రీహరి కృష్ణ, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, వినోద్, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ, సరూర్ నగర్ మండల అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, బాలాపూర్ బాధ్యులు ప్రసాద్ రావు, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం, జూన్ 28: పిట్లం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ వెంకట్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మందుల నిల్వలు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడిన డీఎంహెచ్‌వో, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రిలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్వహణపై పలు సూచనలు చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ఎంసెట్లో మైదుకూరు విద్యార్థి త్రిలోక్ రాయల్‌కు 3,915 వ ర్యాంక్..!

### ఈ సంవత్సరం ఎంసెట్ ప్రశ్నపత్రం అత్యంత కఠినంగా వచ్చినప్పటికీ, క్రమశిక్షణతో కూడిన, పట్టుదలతో చదివిన త్రిలోక్ రాయల్.



ఇది కదా నిజం న్యూస్ కడపజిల్లా జులై 01:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఈఏపీసెట్ ఫలితాలలో వైఎస్సార్ కడప జిల్లా,మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని సాయినాథపురానికి చెందిన బొమ్మిశెట్టి త్రిలోక్ రాయల్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంజనీరింగ్ విభాగంలో త్రిలోక్ రాయల్ కు 3,915 వ ర్యాంక్ సాధించి చదువుపై తనకున్న పట్టుదలను చాటుకున్నారు. త్రిలోక్ రాయల్ తండ్రి బొమ్మిశెట్టి మోహన్ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కాగా, తల్లి లక్ష్మీ రమణమ్మ గృహిణి. ఈ సందర్భంగా త్రిలోక్ రాయల్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఎంసెట్ ప్రశ్నపత్రం అత్యంత కఠినంగా వచ్చినప్పటికీ, క్రమశిక్షణతో కూడిన, పట్టుదలతో చదివి మంచి ర్యాంక్ సాధించడం పట్ల నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో తాను ఇంటర్మీడియట్ ఫలితాలలో 981 మార్కులు, పదవ తరగతిలో 561 మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించినట్లు త్రిలోక్ గుర్తుచేశారు. భవిష్యత్తులో ఒక మంచి ఇంజనీర్‌గా ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి తన వంతు సేవ చేయడమే తన ప్రధాన ధ్యేయమని త్రిలోక్ రాయల్ తన మనసులో ఉన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ మీడియాకు తెలియజేశారు.

# కోనసీమలో మహిళా పోలీసు సేవలకు ప్రజల ప్రశంసలు



అయినవిల్లి పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న జ్యోతి పనితీరుకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. కుటుంబ కలహాల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అనేక మంది భార్యాభర్తల మధ్య తలెత్తిన విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించి, పలు కుటుంబాలను తిరిగి కలిపారని స్థానికులు చెబుతున్నారు. వీరవల్లిపాలెంకు చెందిన దామిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ, ఎస్ఐ జ్యోతి చొరవతో అనేక కుటుంబాలు మళ్లీ కలిశాయని తెలిపారు.

పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదులతో వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ఆకతాయిలపై మాత్రం కఠిన వైఖరి అవలంబిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అర్ధరాత్రి సమయంలో కూడా ప్రజల ఫోన్ కాల్స్‌కు స్పందిస్తూ అవసరమైన సహాయం అందిస్తున్నారని వారు చెబుతున్నారు.

మండలంలోని పలు ప్రాంతాల్లో తరచూ వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ నిబంధనల అమలుపై అవగాహన పెంచడంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నియంత్రణ సాధించడంలో ఎస్ఐ జ్యోతి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని ప్రజలు అంటున్నారు.

మహిళలకు సంబంధించిన వ్యక్తిగత సమస్యలను ఒక మహిళా పోలీసు అధికారితో నిర్భయంగా పంచుకునే అవకాశం కలుగుతోందని పలువురు మహిళలు పేర్కొంటున్నారు. ఫిర్యాదులను సున్నితంగా విని, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని వారు తెలిపారు.

అయినవిల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా నాయకత్వంలో మహిళా పోలీసు అధికారులకు ప్రోత్సాహం లభిస్తోందని, ప్రజలకు మరింత చేరువయ్యే పోలీసింగ్‌కు ఇది దోహదపడుతోందని పలువురు మహిళలు అభినందించారు.

# 50 మంది విద్యార్థుల NCC ఎంపిక

కడపజిల్లా జూలై (ఇది కదా నిజం ):-01: బీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 8వ తరగతి విద్యార్థుల కోసం ఈరోజు జూలై 1 న ఎన్సీసీ ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపికలను 30వ బెటాలియన్ ఎన్సీసీ ఆధ్వర్యంలో నిర్వహించగా, పలు దశల్లో జరిగిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 50 మంది విద్యార్థులు ఎన్సీసీకి ఎంపిక కావడం విశేషం. ఈ ఎంపికల కార్యక్రమంలో 30వ బెటాలియన్, కడపకు చెందిన ఎల్టి సిఓఎల్ బి.లలిత్ బాబు, రాజగోపాల్ రెడ్డి, సుబేదార్ ఏబి. అనిల్ కుమార్, బిహెచ్ఎం.ఆర్ బాలకృష్ణ, హవల్దార్ శశి కుమార్, సిద్ధార్థ్, కె.అంకయ్య పాల్గొని విద్యార్థుల శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పరిశీలించి ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఎన్సీసీ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప వేదిక ఎన్సిసి అని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మొక్కలు నాటడమే కాదు.. నగర సుందరీకరణలోనూ ఎస్‌బీఐ భాగస్వామ్యం



కాకినాడ, (ఇది కదా నిజం) జూలై 1: మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ అన్నారు. నగరాన్ని మరింత పచ్చదనంతో, అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ శాఖలు, కార్పొరేట్ సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

71వ భారతీయ స్టేట్ బ్యాంక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాకినాడ రీజినల్ మేనేజర్ ఎం.వి.వి.ఎం. కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, కార్పొరేషన్ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా భానుగుడి జంక్షన్ నుంచి సర్పవరం జంక్షన్ వరకు మొత్తం 350 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడం, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

మొక్కలు నాటడం ఒక మంచి ప్రారంభమే అయినప్పటికీ వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన ప్రకృతిని అందించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

ఎస్‌బీఐ కాకినాడ రీజినల్ మేనేజర్ ఎం.వి.వి.ఎం. కృష్ణ మాట్లాడుతూ, బ్యాంకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధుల కింద పర్యావరణ పరిరక్షణతో పాటు విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజ అభివృద్ధిలో ఎస్‌బీఐ తన వంతు బాధ్యతను ఎల్లప్పుడూ నిర్వర్తిస్తుందని చెప్పారు.

## ఎన్టీఆర్ సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాపూరు మండలం తెదేపా ప్రధానకార్యదర్శి- నరేంద్ర యాదవ్



నెల్లూరు జిల్లా రాపూరు (ఇది కదా నిజం ):- రాపూరు పట్టణంలోని సిద్ధలయ్య సెంటర్ మరియు కుమ్మరవీధి ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమంలో రాపూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లకదుపు నరేంద్ర యాదవ్ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నెలా పింఛన్లు పారదర్శకంగా, సమయానికి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

పింఛను అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లకదుపు నరేంద్ర యాదవ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురం మండలం తూర్పుపూండ్లలో విషాద ఘటన

నెల్లూరు జిల్లా రాపూర నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తూర్పుపూండ్ల గ్రామంలోని అరుంధతీయవాడలో విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.

స్థానికులు సమాచారం మేరకు, మంగళవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో తూర్పుపూండ్ల గ్రామానికి చెందిన పొట్టెల రాంబాబు,వయసు (32),తన ఇంట్లో టేబుల్ ఫ్యాన్ ప్లగ్‌ను స్విచ్ బోర్డులో అమర్చే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవాహానికి గురయ్యాడు.

వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా రాంబాబును గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం, నిమిత్తం పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. స్విచ్

## కాంగ్రెస్‌లోకి చేరికల జోరు ఆరేకోడు నుంచి అధికార పార్టీలోకి బీ.ఆర్.ఎస్, సీ.పీ.ఎం ముఖ్య నేతలు.

ఖమ్మం: మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోట వీరభద్రం ఆధ్వర్యంలో ఆరేకోడు గ్రామానికి చెందిన బీ.ఆర్.ఎస్, సీ.పీ.ఎం పార్టీల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీ.పీ.ఎం ముఖ్య నేత పేరెల్లి మధు, బీ.ఆర్.ఎస్ ముఖ్య నేత ఎనిగండ్ల రాంబాబు తమ అనుచరులతో కలిసి అధికార పార్టీ బాట పట్టారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా రంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న విస్తృత అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలివేరు బాబు, గునిగంటి రమేష్, ఉప్పుగండ్ల ప్రసాద్, గునిగంటి సురేష్, కుసుమ రాజ, అరేంపుల రామారావు, మహిళా నాయకురాళ్లు గన్నోజు గోవిందమ్మ, అరేంపుల సునీత తదితరులు పాల్గొన్నారు.



# సినిమా న్యూస్

## ‘టాక్సిక్ లేడీస్’ గ్లింప్స్ విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా వస్తోన్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ‘టాక్సిక్’. ఇందులో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుండగా.. నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఎన్నో వాయిదాల తర్వాత ఆగస్టు 26న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో ఏకకాలంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది. అయితే.. ప్రేక్షకులను థియేటర్లకు తీసుకురావాలంటే టీజర్, ట్రైలర్ లేదా ప్రమోషనల్ కంటెంట్‌తో ఏదో ఒక మ్యాజిక్ చెయ్యాలి. దీంతో ఈ సినిమాని థియేటర్లోనే చూడాలి అనే ఫీలింగ్ ఆడియన్స్‌లో కలగాలి.

ఈ క్రమంలోనే టాక్సిక్ ప్రమోషనల్ కంటెంట్ అలాంటి ఓ ఫీల్‌ను ప్రేక్షకుడికి ఇచ్చేసింది. రిలీజ్‌కు సిద్ధం అవుతున్న ఈ చిత్రం నుంచి ‘లేడీస్ అండ్ లేడీస్’ అంటూ ఓ స్పెషల్ గ్లింప్స్‌ను షేర్ చేశారు మేకర్స్. బోల్డ్ అండ్ రా అండ్ రస్టిక్‌గా స్టైలిష్ మేకింగ్‌తో వచ్చిన ఈ గ్లింప్స్ ఒక్కసారిగా బుర్ర పాడు చేసేసింది. రొమాంటిక్ సీన్స్‌తో పాటు యాక్షన్స్‌తో కావల్సినంత కంటెంట్‌ను ఇచ్చేసింది. ఇక ఇందులో గంగా పాత్రలో నయనతార, మెల్లిసాగా రుక్మిణి వసంత్, నదియాగా కియారా అద్వానీ, ఎలిజబెత్‌గా హుమాఖురేషి, రెబెక్కాగా తారాసుతారియా ఎంట్రీస్ ప్రేక్షకులకు పిచ్చేక్కిస్తున్నాయి. “లేడీస్ అండ్ లేడీస్’ ఒక్కొక్కరిగా వస్తారా.. ఒకేసారి వస్తారా’ అంటూ సాగిన ఈ గ్లింప్స్ మొత్తంగా సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేస్తుంది.




## నమ్మండి ఈసారి కొడుతున్నాం

తాను నటించిన సినిమా వచ్చి మూడేళ్లు అయిందని, అందుకు అభిమానులు అందరూ క్షమించాలంటూ అక్కినేని అఖిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సారి మాత్రం లెనిన్ సినిమాతో హిట్ కొట్టబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. మురళి కిషోర్ అబ్బూరి, హీరో అఖిల్ కాంబినేషన్ లో వస్తున్న లేటెస్ట్ మూవీ లెనిన్. ఈ మూవీలో భాగ్యశ్రీ హీరోయిన్ గా మెరువనుండగా.. నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. జూలై 10వ తేదీన థియేటర్లలో ఈ సినిమా రిలీజ్ కానుండగా.. మంగళవారం విశాఖ వేదికగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా హీరో అఖిల్ అక్కినేని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు తాను ఎక్కువగా మాట్లాడకూడదని.. రిలీజ్ రోజు తన సినిమానే మాట్లాడుతుందని అదిరిపోయే స్టేట్మెంట్ ఇచ్చారు. తాను నిద్రపోయి రెండు రోజులైందని.. అయినా కూడా మిమ్మల్ని చూసేందుకు, ఎనర్జీ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు వచ్చిన సినిమాలు ఒక ఎత్తు అయితే.. ఈ సినిమా మరో ఎత్తు అన్నారు. ఈసారి కచ్చితంగా హిట్ కొడుతున్నట్లు కీలక వ్యాఖ్యలు చేశారు అఖిల్.

## ఇది నా కెరీర్‌లో చాలా స్పెషల్





రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ ‘స్పిరిట్’. ఈ సినిమాకు సంబంధించిన ప్రకటన విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇందులో ప్రభాస్ సరసన ముందుకు దీపికా పదుకొణెను హీరోయిన్‌గా ఎంపిక చేసినప్పటికీ.. పలు కారణాల వల్ల ఆమెను తొలగించి త్రిప్తిని ఫైనల్ చేశారు. అంతేకాకుండా సందీప్ రెడ్డి వంగా ‘స్పిరిట్’ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేసి ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ చేశారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా? అని ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రిప్తి ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. తాను ఈ సినిమా విషయంలో చాలా ఎక్సైటింగ్‌గా ఉన్నానని చెప్పారు. ఈ చిత్రం తన కెరీర్‌లో ఒక విభిన్నమైన, చాలా ప్రత్యేకమైన అనుభవంగా నిలవబోతోందని అన్నారు.

అయితే సినిమాకు సంబంధించిన మరిన్ని ముఖ్యమైన వివరాలను షేర్ చేయడానికి ఇది సరైన సమయం కాదని, ఇప్పుడే అన్ని విషయాలు చెప్పడం చాలా తొందరపాటు అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. సరైన సమయం వచ్చినప్పుడు మేకర్స్ అన్ని వివరాలు వెల్లడిస్తారని, అప్పటివరకు ప్రేక్షకులు ఓపికగా ఉండాలని కోరారు. చివరగా, సమయం ఆసన్నమైనప్పుడు థియేటర్లలో ప్రేక్షకులకు ఒక సరికొత్త విజువల్ ట్రీట్ అండ్ వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ లభిస్తుందని, వారు దీన్ని ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నట్లు తృప్తి దిమ్రి వెల్లడించారు. ‘యానిమల్’ సినిమాతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న తృప్తి, ఇప్పుడు మళ్లీ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలోనే ప్రభాస్ సరసన నటిస్తుండటంతో ఈ కాంబినేషన్‌పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఈ చిత్రంలో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రస్తుతం తృప్తి దిమ్రి మాట్లాడిన మాటలను సోషల్ మీడియాలో ప్రభాస్ ఫ్యాన్స్ విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు.



## సైలెంట్ గా స్టార్ట్ అయిన జాంబిరెడ్డి -2

టాలీవుడ్‌లో సరికొత్త జాంబీ జానర్‌ను పరిచయం చేసి భారీ విజయాన్ని అందుకున్న ‘జాంబీ రెడ్డి’. తేజా సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబోలో వచ్చిన ఈ చిత్రానికి సీక్వెల్ రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్ పార్ట్ 2ః షూటింగ్ సైలెంట్ గా అధికారికంగా ప్రారంభమైంది. అంతేకాకుండా సినిమాకు సంబంధించిన అత్యంత కీలకమైన మొదటి షెడ్యూల్ చిత్రీకరణను కూడా చిత్రబృందం విజయవంతంగా పూర్తి చేసుకుంది.




ఈ సీక్వెల్‌కు బాలీవుడ్ డైరెక్టర్ సుపర్ణ్ వర్మ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. గతంలో నెట్ ఫ్లిక్స్ లో వచ్చిన పాపులర్ వెబ్ సిరీస్ ‘రానా నాయుడు’తో మంచి గుర్తింపు తెచ్చుకున్న సుపర్ణ్ వర్మ, ఈ సినిమాతో డైరెక్టర్ గా తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటి భాగాన్ని అద్భుతంగా తెరకెక్కించిన దర్శకుడు ప్రశాంత్ వర్మ, ఈ పార్ట్ 2 కి కేవలం కథ మాత్రమే అందిస్తుండటం విశేషం. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ఐడియాలజీతో రాబోతున్న ఈ కథలో మరిన్ని ఆసక్తికరమైన ఎలిమెంట్స్ ఉండబోతున్నాయట. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ, ప్రముఖ నటుడు సంజయ్ కపూర్ కుమార్తె షనాయా కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌తో టాలీవుడ్‌లోకి ఫీమేల్ లీడ్‌గా అడుగుపెడుతుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అత్యున్నత సాంకేతిక విలువల మధ్య తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్‌ను పంచడం ఖాయంగా కనిపిస్తోంది. మిరాయ్ తర్వాత తేజా సజ్జా నటిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.